క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు పరామర్శ..



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల, తాళ్ల గూడెం గ్రామానికి చెందిన పలువురు ఇటీవల మృతి చెందగా ఆదివారం జరిగిన దశదిశకర్మ కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారయణ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, గుజ్జర్లపూడి రాంబాబు, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, బానోత్ నరసింహానాయక్, ముక్తి సాంబశివరావు, దొడ్డ వేణు, మాలోత్ బావ్‌సింగ్ నివాళులర్పించారు.

సీసీ కెమెరాల వితరణ



సీసీ కెమెరాలు అందజేస్తున్న దాతలు

కామేపల్లి: మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవాలయానికి సీసీ కెమెరాలను గ్రామస్తులు ఆదివారం అందజేశారు. దేవాలయంలో ఇటీవల పలుమార్లు దొంగలు చోరీకి పాల్పడడంతో దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు దేవాలయ నిర్వాహణ సభ్యులు తెలిపారు. కెమెరాలు అందించిన వారిలో పుచ్చకాయల కృష్ణయాదవ్, పెద్ద వెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు, కోటయ్య, వంశీ, కంపసాటి కృష్ణ, సపావట్ పవన్, భట్టు నవీన్ ఉన్నారు.

ఖమ్మం ట్రాఫిక్ సీఐగా సత్యనారాయణ

ఖమ్మంక్రైం: ఖమ్మం ట్రాఫిక్ సీఐగా బెల్లం సత్యనారాయణను నియమిస్తూ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాఫిక్‌లో మోహన్‌బాబు, ఎఆర్ నుంచి ఆర్ఐ సాంబశివరావు ట్రాఫిక్ సీఐలుగా ఉండగా సత్యనారాయణను నియమించారు.

భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని వైరారోడ్ శ్రీ జలాంజనేయ స్వామి దేవస్థానంలో విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు శ్రీ భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, గడదేశీ వెంకటేశ్వర్లు, బొడ్డు కృష్ణ, పసుమర్తి రవి, కనగంటి నాగమణి ఉన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	డిమాంట్ కాలనీ 2
వినోద	ఆయ్..
సాయిరాం	తంగలాన్
ఆదిత్య	మారుతినగర్ సుబ్రమణ్యం, కమిటీ కుర్రోళ్లు
శ్రీనివాస/ సినీ గెలాక్సీ	డబుల్ ఇస్మార్ట్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	24	పాలకూర	3
పచ్చిమిర్చి	24		20
కాకర	26	చుక్కకూర	3
బోడ కాకర	160		20
బీర	36	తోటకూర	3
దొండ	26		20
పొట్లకాయ	40	గోంగూర	5
చిక్కుడు	66		20
గోరుచిక్కుడు	36	మెంతికూర	2
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	36		40
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	54		20
క్యాప్సికం	66	-ఖమ్మం వ్యవసాయం	

బొజ్జ గణపయ్యలు సిద్ధం

అమ్మకానికి రెడీగా వినాయక విగ్రహాలు

- రోడ్ల వెంట ఆకర్షణీయంగా..

ఖమ్మంగాంధీచౌక్: వినాయక చవితి సమీపిస్తున్న వేళ గణపయ్య విగ్రహాలను విక్రయదారులు సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఖమ్మం నగరంతో పాటు, పట్టణాల్లో, గ్రామాల్లో రహదార్ల వెంట గణపతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఖమ్మం నగరంలో ఏ రహదారి వెంట చూసిన గణపతి విగ్రహాలు దర్శనమిస్తున్నాయి. రోటరీనగర్, వైరా రోడ్డు, బైపాస్ రోడ్, నాయుడు పేట జంక్షన్, వరంగల్ క్రాస్ రోడ్డు, ఇల్లెందు క్రాస్ రోడ్డు, ఖానాపురం, ముస్తాఫానగర్ తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉంచారు. రహదార్ల వెంట ఏర్పాటు చేసిన విగ్రహాలకు ఆకర్షణీయంగా రంగులు కూడా దిద్దుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను సైజును బట్టి, డిమాండ్‌ను బట్టి ధరను నిర్ణయించి విక్రయిస్తున్నారు. విగ్రహం సైజును బట్టి రూ.5 వేల నుంచి రూ. 30 వేల వరకు కూడా విక్రయిస్తున్నారు. అంతకన్నా తక్కువ ధరలకు కూడా విగ్రహాలు అందుబాటులో ఉన్నాయని విక్రయదారులు చెబుతున్నారు.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు



విగ్రహానికి రంగులు అద్దుతున్న కళాకారుడు



నాయుడుపేట జంక్షన్‌లో..

సంక్షేమ బోర్డు నిధులు ఎల్ఐసీకి ఇవ్వొద్దు



నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

ఖమ్మంమయూరిసెంటర్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు ఎల్ఐసీకి ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని జూబ్లీ క్లబ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రూ.3,600 కోట్లు ఉన్న వెల్ఫేర్ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికులకు దక్కకుండా చేయాలనే కుట్రలను చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు రెంటపల్లి మోతీరయ్య, జోనోజు లక్ష్మయ్య, అమరబోయిన లింగయ్య, ఎర్ర మల్లికార్జున్, రమణ, మేడికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్: కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఎల్ఐసీకి కట్టబెట్టాలనే ఆలోచన విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పటేల్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని 3వ డివిజన్ బల్లేపల్లిలోని సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ... కార్మికులు అనేక పోరాటాలతో సాధించుకున్న బోర్డు, బోర్డు నిధులను ఆస్వాదించడానికి అన్ని ఆటంకాలే ఎదురవుతున్నాయన్నారు. ఇకనైనా ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేదంటే యువత కార్మిక లోకం కళ్లు ఎర్ర చేయక తప్పదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎ.అశోక్, జి వెంకటేశ్వర్లు, డి.నరసింహారావు, కె. రాజు, దాసు, శ్రీను యం. హరీష్, ఎల్లయ్య తదితరుల పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో డెంగీ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిసరాల్లో ఉన్న పూలకుండీలు, కూలర్లు, ఖాళీ కొబ్బరి బొండాలు, టైర్లు, మూతల్లో నీరు లేకుండా చూడాలని, డాబాలపై నీరు నిల్వ ఉంటే వెంటనే శుభ్రం చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాదులను అరికట్టేందుకు కేఎంసీకి సహకరించాలని కోరారు.

బీసీల ఐక్యతకు నాంది పలకాలి

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీల సాధికారితకు బీసీల రిజర్వేషన్ సాధనకు కృషిచేసిన బీసీ మండల్ స్ఫూర్తి బీసీల ఐక్యతకు నాంది పలకాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి గౌరవ సలహాదారులు రిటైర్డు సీఐ పుల్లూరు నాగయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్ నజీమా, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భద్రూనాయక్ అన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల ప్రదాత బిందేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్ జయంతి సందర్భంగా ఆదివారం ఖమ్మం సంఘం కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఉపేంద్ర బాయి అద్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో రూస్సీ, జాన్‌బీ, త్రివేణి, జ్యోతి, భవాని, నాగమణి, లలిత,కల్పన ,పార్వతి,సుశీల,ఉష, హనుమంతరావు, రవీందర్‌నాయక్, నాగేశ్వరావు, వీరన్న, శ్రీనివాస్,మురళి, మోహన్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం మామిళ్లగూడెం: నివాళులర్పిస్తున్న నాయకులు

కామేపల్లి: మండలంలోని పండితాపురం గ్రామంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ ఆధ్వర్యాన బిందేశ్వర ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బానోత్ నరసింహానాయక్, శీలం పుల్లయ్య, మేకల మల్లిఖార్జున్ రావు, మహేష్, వెంకటేష్, పాటిబండ్ల ప్రసాద్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బద్దల శేఖర్, అరవ లాల కృష్ణ, చింతల పెద్ద వెంకయ్య, ప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

రేపు కృష్ణాష్టమి వేడుకలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లి శ్రీ వెంకటేశ్వర గోశాలలో మంగళవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు ఉంటాయని గోశాల నిర్వాహకులు ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీనివాసాచార్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గోశాల ప్రాంగణంలో సప్త గోకులంలో శ్రీ వేణుగోపాలస్వామికి పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. గోశాలకు భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి రావాలని అర్చకులు పేర్కొన్నారు.

ఆశ్రమంలో పండ్లు పంపిణీ



రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ జన్మదినం సందర్భంగా ఆదివారం నగరంలోని బల్లేపల్లి మదర్‌థెరిస్సా మానసిక వికలాంగ ఆశ్రమంలో కేక్ కట్ చేసి రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు కార్పొరేటర్ లాకావాత్ సైదులు, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మారం కరుణాకర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంటే ముక్కల నాగేశ్వరరావు, సత్యంబాబు, యశ్వంత్ వర్ధన్, రెంటాల ప్రసాద్, హరిసింగ్, నర్సింహారావు, రమేష్, వీరయ్య, నరేష్, రామారావు, మోహన్‌రావు, సూరయ్య, భిక్షం, కృష్ణప్రసాద్, ఘనీ పాషా, కృష్ణ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురంలో లబ్ధిదారులకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసుతో మంజూరైన రూ.1.17లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వి.సుదర్శన్‌రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. నాయకులు వెంకటేశ్వర్లు, మధురెడ్డి, రవి, ఆంజనేయులు, మధుసూదన్, వీరభద్రం పాల్గొన్నారు.

నేలకొండపల్లి: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ నాయకులు వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో రెబ్బ ఏసుకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం అందించారు. మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, బొల్లగాని వెంకటరామారావు, ఠాగూర్ రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులోని అవేర్ హాస్పిటల్‌లో ఆదివారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవేర్ గ్రూప్ హైదరాబాద్, మ్యాక్స్ విజన్ ఖమ్మం హాస్పిటల్‌కు చెందిన వైద్యులు ఉచిత కంటి పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. డాక్టర్ విక్రమ్‌సింగ్, నిర్వాహకులు శ్రీకాంత్, దేవేందర్, అవేర్ సిబ్బంది ఎన్. హరిరమేష్, కోటిరెడ్డి పాల్గొన్నారు.

కుక్కలు ఉన్నాయి జాగ్రత్త..!

- స్వైరవిహారం చేస్తున్న గ్రామసింహాలు
- వాహనాలు వెంట పడటంతో ప్రమాదాలు
- బయటకు వెళ్లాలంటే వణికిపోతున్న ప్రజలు

నేలకొండపల్లి: వీధి కుక్కల బెడద తీవ్రంగా మారింది. వాటిని చూస్తే చాలు భయంతో ప్రజలు పరుగులు పెడుతున్నారు. వాహనాలు వెంట పరుగులు తీస్తూ ప్రమాదాలకు పాల్పడుతున్నాయి. మనుషులపై దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి.

పాలేరు నియోజకవర్గంలో నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. డివిజన్‌లో వీధి కుక్కలకు పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజలను ఉరికిస్తున్నాయి. దీంతో అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. మండల కేంద్రంలో వీధి కుక్కల కాదు పెంపుడు కుక్కలు సైతం వెంటపడి బాలుడిని తీవ్రంగా గాయపరిచాయి. ఏ పంచాయతీలో చూసినా కుక్కల గుంపులు విపరీతంగా కనిపిస్తున్నాయి. మండలంలోని బోదులబండ గ్రామంలో బైక్‌పై వెళ్తున్న వారిని వెంటపడి తరుముతున్నాయి. ఏమరపాటుగా ఉంటే అంతే కుక్కల దాడి తప్పదు. పగలు, రాత్రిళ్లు గ్రామ సింహాలు ప్రత్యేక సమావేశాలు పెట్టుకున్నట్లుగానే గుంపులుగా చేరుతున్నాయి. ఎవరైనా కనిపిస్తే పిక్కలు పడుతున్నాయి.



బైరవునిపల్లిలో కుక్కల గుంపు

జనన నియంత్రణ కేంద్రాలు లేకనే....

నియోజకవర్గంలో శునకాల జనన నియంత్రణ కేంద్రాలు ఉంటే చాలా వరకు వీధి కుక్కలను తగ్గించేందుకు అవకాశం ఉంది. కానీ ప్రభుత్వం ఏ దిశగా కేంద్రాల వైపు చూడటం లేదు. దీంతో గ్రామాల్లో కుక్కల ఉత్పత్తి ఏటేటా పెరుగుతున్నాయి. దీంతో గ్రామాల్లో కుక్క కాటుకు గురైన బాధితులు ఆస్పత్రిల చుట్టూ తిరుగుతున్నారు. పాలేరు డివిజన్‌లో కుక్కకాటు కేసులు అధికంగా ఉన్నందున్న వెంటనే జనన నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే చాలా ప్రయోజనం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

డివిజన్‌లో కొన్ని ఘటనలు..

- నేలకొండపల్లి మండల కేంద్రంలో పి.సాయి అనే చిన్నారి వెంట పడటంతో రోడ్డు మీద పడి తీవ్ర గాయాలయ్యాయి.
- సదాశివాపురంలో ఓ వృద్ధురాలిని తీవ్రంగా గాయపరిచాయి.
- ఆరెగూడెంలో ఒకే రోజు ఇరువురుపై దాడి చేసి గాయపరిచాయి.
- బోదులబండలో నాగేశ్వరరావు అనే వ్యక్తి బైక్‌పై మంద్రాజుపల్లి వైపు వెళ్తుండగా వెంటపడటంతో బైక్ మీద నుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి.
- కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు, మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో కుక్క కాటు బాధితులు ఉన్నారు.
- తిరుమలాయపాలెం మండలంలోని హైదరసాయిపేట గ్రామంలో ఒక యువకుడిని తీవ్రంగా గాయపరిచాయి.
- ఖమ్మం రూరల్ మండల పరిధిలో పలు గ్రామాల్లో కుక్కకాటు కేసులు అధికంగా ఉన్నాయి.

చర్యలు తీసుకుంటాం....



మండలంలోని వివిధ పంచాయతీల్లో ఉన్న కుక్కల నియంత్రణకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పంచాయతీలలో వీధి కుక్కల సైర్వ విహారం చేయకుండా పట్టించేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అనుమతులు తీసుకుంటామని అన్నారు.

– ఎం.యర్రయ్య, ఎంపీడీఓ, నేలకొండపల్లి

కరిచిన చోట సబ్బుతో కడగాలి



కుక్క కరిచిన చోట వెంటనే సబ్బుతో పూర్తిగా కడగాలి. చిన్న గాయమైతే స్థానిక హస్పిటల్‌లో చికిత్స అందిస్తాం. గాయాలు పెద్దగా ఉంటే ఖమ్మం ప్రధాన హస్పిటల్ కు పంపిస్తాం. కట్టు కట్టకుండా వెంటనే హస్పిటల్‌కు తీసుకురావాలి.

– డాక్టర్ కె.రాజేష్, వైద్యాధికారి, నేలకొండపల్లి

నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేయాలి



కుక్కల నియంత్రణ కోసం ప్రత్యేకంగా మండల కేంద్రాల్లో నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. టీకాలు అందుబాటులో సిద్ధంగా ఉండాలి. అదే విధంగా పెంపుడు కుక్కల యాజమానులకు తగిన సూచనలు చేయాలి. కుక్క కాటు వలన జరిగే అనర్థాల గురించి తెలియజేయాలి.

– గుండు మహేష్, బోదులబండ

ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో కానిస్టేబుళ్లు

ఖమ్మంక్రైం: 2002 బ్యాచ్‌కు చెందిన 40 మంది పోలీస్ కానిస్టేబుళ్లు ఆదివారం నగరంలోని హోటల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒక చోట చేరి గత అనుభవాలు నెమరవేసుకోన్నారు. నిత్యం పని ఒత్తిడిలో ఉండే సహచరులు ఒకరికొకరరు ఆత్మీయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

రఘునాథపాలెం: కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈ నెల 30న తలపెట్టిన చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జి.రామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ రఘునాథపాలెం కేజీబీవీ స్కూల్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యల పైన వాటి పరిష్కారానికి దృష్టి సారించాలని ప్రజా ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. రిటైర్డ్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు ఇవ్వాలని ఆ పోస్టుల వారి కుటుంబ సభ్యులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఆవుల అశోక్ నాగలక్ష్మి, శిరీష, నాగలక్ష్మి, సంధ్య, శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



ముళ్లపొదలను తొలగించరూ..





మండలంలోని కొమ్మినేపల్లి పంచాయతీలోని మీసేవా సెంటర్ సమీపంలోని ఖాళీ స్థలంలో పెద్ద ముళ్ల పోదలతో నిండిపోయింది. దీంతో చుట్టు పక్కల వారు చెత్తాచెదారాన్ని తీసుకొచ్చి ఆ ఖాళీ ప్రదేశంలో పడేస్తున్నారు. దీంతో ఆ ప్రాంత వాసులకు ఇబ్బందికరంగా మారింది. రాత్రి సమయాల్లో పాములు, తేళ్లు తిరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి ఖాళీ ప్రదేశాన్ని శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

- కామేపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి : రవీందర్, జీపీ ప్రత్యేకాధికారి, 9281482717

ఘనంగా బోనాలు..

శ్రావణ మాస బోనాల వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. - సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంగాంధీచౌక్: కాల్వొడ్డులో బోనాలతో శివసత్తులు



ఖమ్మంఅర్బన్: పాండురంగాపురంలో మొక్కులు చెల్లిస్తున్న భక్తులు



కామేపల్లిలో..



ఖమ్మం మామిళ్లగూడెం: గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో..



తిరుమలాయపాలెంలో..